జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 15 | జూలై | 2025 | పేజీలు: 11

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతి జెన్

2



### పచ్చని తెలంగాణ లక్ష్యంగా

# వన మహోత్సవం

### మంత్రి కొండ సురేఖ

### స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల మండలం జులై 14 (ప్రజా జ్యోతి):** కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కి చర్ల గ్రామం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ మరియు పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ..మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**చేవెళ్ల, జూలై 14 (ప్రజా జ్యోతి):** రాను న్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల పనిచేసి బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బిఆర్ఎస్ సీనియర్ నేత గోనె కరుణార్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం ముడిమ్యాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత గోనె మాధవరెడ్డి సహా100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి సబితా ఇంద్ర రెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ..మిగతా 2లో



### పేదల భూములను లాక్కొనే అధికారం

# ఎవ్వరికీ లేదు..



భూములు ఎవడి అబ్బా సొత్తు కాదని,
యెన్కెపల్లి రైతుల జోలికొస్తే
ఖబర్దార్ అని ఈటల రాజేందర్ హెచ్చరించారు

పన్నెండేళ్లకు పైగా సాగు చేసుకుంటే పట్టాలు ఇవ్వాలని చట్టంలో ఉంది..

కర్ర ఎర్ర బాడగానే కన్ను ఎర్ర పడ్డట్టు ప్రభుత్వం తీరు

మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్

యెన్కెపల్లి భూ బాధితులకు సంఘీభావం తెలిపిన ఈటల రాజేందర్

**మొయినాబాద్, జూలై14 (ప్రజా జ్యోతి):** పన్నెండేళ్ల పాటు ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగించే పేదలకు పట్టాలు ఇవ్వాలనేది రెవెన్యూ చట్టంలో ఉందని కానీ ఇక్కడ యెన్కెపల్లి రైతులు 70 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం రెవెన్యూ చట్టానికి విరుద్ధంగా ఉందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు, బీజేపీ నేత ఈటల రాజేందర్ పేర్కొన్నారు, హైదరాబాద్ ..మిగతా 2లో

## బోనాల పండుగ అంటేనే తెలంగాణ సాంస్కృతి సంప్రదాయం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్,మైలార్దేవుపల్లిలో ఘనంగా బోనాల తొట్టెల ఊరేగింపు ఉత్సవాలు

అమ్మవారి తొట్టెల ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



*రాజేంద్రనగర్, జూలై 14 (ప్రజా జ్యోతి) బోనాల పండుగ అంటేనే తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి, గగన్ పహాడ్, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధుర నగర్ అమ్మవారి తొట్టెల, పలహారం బండి ఊరేగింపు ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అమ్మవారి తొట్టెల ఊరేగింపు ఉత్సవాలలో పాల్గొన్నారు. పోతురాజుల విన్యాసాలతో, తీన్మార్ డాన్స్ లతో అంగరంగ వైభవంగా* ..మిగతా 2లో



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతి జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 14(ప్రజా జ్యోతి):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుండి ప్రజావాణి లో 126 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరు సమయ పాలన పాటించాలని,తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయి లో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో 126 దరఖాస్తులు రాగా అందులో కలెక్టరేట్ సెక్షన్లకు , రెవిన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ఆర్ డి ఓ వా సుచంద్ర , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ అంటేనే తెలంగాణ సాంస్కృతి సంప్రదాయం



మొదటి పేజీ తరువాయి...

తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. బోనాల పండుగ అంటేనే తెలంగాణ బ్రతకన్నారు ఈ బోనాల పండుగకు ప్రభుత్వం తరఫున దేవాలయాల సుందరీకరణకు నిధులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసి ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఉదయాన్నే మహిళలు బోనాలను తయారుచేసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి వర్షాలు మంచిగా పడి, పంటలు సమృద్ధిగా పండి, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రజలు జీవించేలా అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ముద్దం మల్లారెడ్డి,నాయకులు దేవేందర్ రెడ్డి,చేవెళ్ళ ప్రసాద్, పవన్ గౌడ్,జల్లపల్లి శ్రీనివాస్,తోట రాములు, నరసింహ గౌడ్, సుదర్శన్ రెడ్డి, సరికొండ వెంకటేష్, ధనుంజయ్, శివకుమార్, శ్రీనివాస్, చిన్న, తలారి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల భూములను లాక్కొనే అధికారం ఎవ్వరికీ లేదు..

మొదటి పేజీ తరువాయి...




శివారులోమొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి సర్వే నంబర్ 180లో గోశాల స్థలంలో యెన్కెపల్లి భూ బాధితులు 8 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. వీరికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం అధ్వర్యంలో బీజేపీ నాయకులు పూర్తి సంపూర్ణ మద్దతు నలుకుతున్నారు ఇందులో బాగంగా ఈటల రాజేందర్ సోమవారం పాల్గొని వారి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల నుంచి భూములను తీసుకొని పెద్దలకు కట్టబెట్టాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. పేదల భూములు ఎవడి అబ్బా సొత్తు కాదని, వారి జోలికొస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికీ తెలియకుండా ప్రభుత్వ అసైన్డ్ భూములను అక్రమంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిందని ఆరోపించారు. ఫార్మాసిల పేరిట భూములు తీసుకొని ఇప్పటి వరకు రైతులకు



పరిహారం ఇవ్వలేదని తుక్కుగూడలో ఇదే జరిగిందని తెలిపారు. పైగా అదే కంపనీల్లో రైతులు కూలీలుగా పనిచేస్తున్నారని కోట్ల విలువైన భూములను ఇచ్చి అదే కంపనీలో నౌకర్లుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో అనేక భూ పోరాటలు చేశానని బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసప్పుడు పేదలకు అన్యాయం చేస్తున్నందుకు అప్పట్లోనే వ్యతిరేకించానని గుర్తుచేశారు. ఎన్నో ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్న సాగు భూముల్లో గోశాల ఏర్పాటు చేయడం సరైనది కాదని సాగుకు పనికి రాని భూముల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. గోశాలకు తాము వ్యతిరేకం కాదని పేదల నుంచి భూములను తీసుకుంటుదన్నందుకే తాము వ్యతిరేకమన్నారు. గోశాల మీద అంత ప్రేమ ఉంటే ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ ఏర్పాటు చేయాలని సూచిం చాడు. యెన్కెపల్లి పేదలకు న్యాయం చేసేంత వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు ప్రజలు కూడా ఆలోచన చేయాల్సిన అవసరముందని ఎవరూ ప్రజల పక్షాన ఉన్నారో. ధర్మం వైపు పనిచేస్తున్నారో. గుర్తుచేసుకొని ఎన్నికల్లో ఓటు వేయాలని సూచించారు. అంతేకాకుండా ఉన్యాయం జరిగితే ఏ పార్టీ ప్రజల వైపు ఉద్యమం చేస్తుందో కూడా గుర్తుచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడి వచ్చిన వారికి భోజనాలు తీసుకువస్తున్న వాహనాన్ని పోలీసులు అడ్డుకోవడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. వెంటనే మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం నచ్చజెప్పడంతో రైతులు శాంతించారు. అక్కడికి వచ్చిన వారికి రత్నం స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, అందెల బాబయ్య, ఎల్లని వెంకటేష్ గౌడ్, గున్నాల గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తూర్పు శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్,చంద్రశేఖర్ రెడ్డి శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ గౌడ్ ప్రభాకర్ యాదవ్,యెన్కెపల్లి రైతులు సికిందర్, దప్పు రమేష్ ఈశ్వర్, న్యాలటి మహిపాల్, న్యాలటి చిట్టిబాబు,రైతులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

మొదటి పేజీ తరువాయి...

ఆహ్వానించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కార్తీక్ రెడ్డి సమక్షంలో ఘనపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ బిజెపి నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మాజీ సీఎం కేసీఆర్ హయాంలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే దివాలా తీసిందని విమర్శించారు. రేవంత్ సర్కార్ ప్రజలకు చేసిందేమీ లేదని, ఇంకా పూర్తిస్థాయిలో రుణ మాఫీ జరుగలేదని, రైతు భరోసా రాలేదని ఆరోపించారు. రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పూర్తి వ్యతిరేకత వచ్చిందని ప్రస్తుతం వచ్చే ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితిని అందిపుచ్చుకొని మెజార్టీగా బీఆర్ఎస్ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. ఇందుకోసమే ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో గోనె మాధవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, రమేశ్, రాజు, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవి, కృష్ణ, మహేశ్, మల్లేశ్, లక్ష్మయ్య, బాలయ్య, సుధాకర్, సురేశ్, నందు, రజనీకాంత్, బి.మహేశ్, కరుణాకర్, కల్యాణ్, ఉదయ్, శ్రీరాం, దయాకర్, ప్రదీప్,



రాము, ధన్‌రాజ్, సన్నీ, విజయ్, తేజ, పవన్‌కుమార్, రాములు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, దేశమోళ్ల ఆంజనేయులు, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిపాల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శేరి శివారెడ్డి, నరహరి రెడ్డి, అంజన్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ గని, మాధవ రెడ్డి, మురళి రాంప్రసాద్, తోట చంద్రశేఖర్, మహేందర్, జైపాల్ రెడ్డి, వెంకటేష్, మాణిక్య రెడ్డి, శేరి రాజు, ఆరిఫ్ , గోనె రాల్‌రెడ్డి, గోనె రాఘవేందర్‌రెడ్డి, పృధ్విరాజ్, కార్తీక్, శ్యామ్ రావు, పాండు గౌడ్, తెలుగు నవీన్, శ్రీకాంత్, నందు, సాయికుమార్ పాల్గొన్నారు.

## పచ్చని తెలంగాణ లక్ష్యంగా వన మహోత్సవం



మొదటి పేజీ తరువాయి...

పచ్చద నాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అన్నారు వన మహోత్సవ కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయం వద్ద దొంగ అఘోరాల హల్చల్


**పూజలతో ఆలయ శక్తిని పెంచుతామని నమ్మబలికిన అఘోరాలు...**

**పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పరార్...**

**తిరుమలగిరి జులై 14 (ప్రజాజ్యోతి)** బోయినపల్లి రాయల్ ఎంక్లేవ్ లోని అయ్యప్ప దేవాలయం వద్ద సోమవారం ప్రత్యేక పూజలతో బాగుచేస్తామంటు భక్తులతో పాటు,ఆలయ శక్తిని పెంచుతామని ఆలయ పూజారులను నమ్మబలికి హల్చల్ చేసారు.అయితే గత కొద్ది రోజులుగా స్థానిక అయ్యప్ప శబరీ తీర్థం దేవాలయంలో పునఃనిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఈ నిర్మాణ పనులలో భాగంగా సోమవారం ఉదయం గర్భగుడి నిర్మాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సమయంలో కారులో ఇద్దరు అఘోరాలు మరో 5గురు బాబా వేషాధారణలో ఉన్నవారు అక్కడికి వచ్చారు.ఈ విషయం గమనించిన ఆలయ ఫౌండర్,పూజారి కపిల్ బరాబర్ వారిని గట్టిగా ప్రశ్నించారు.వారితో మీరు ఎలాంటి పూజలు చేస్తారని ప్రశ్నించడంతో వారు పొంతనలేని



సమాధానాలు చెప్పడంతోఅనుమానం వచ్చిన ఆయన వారిని గట్టిగా నిలదీశారు.వారు నిజంగా అఘోరాలు కారని,వారు సరైన సమాధానం చెప్పలేని వాస్తవాలతో తాను వారిని కొంచెం గట్టిగానే ప్రశ్నించానని తెలిపారు.వారు చార్ ధామ్ యాత్ర చేస్తున్నామని చెప్పారని,చార్ ధామ్ అంటే ఏమిటని తాను వారిని ప్రశ్నించగా,చార్ ధామ్ అంటే



గంగోత్రి,యమునోత్రి,కేదార్‌నాథ్,బద్రీనాథ్ అని అన్నారని,కానీ అసలు చార్ ధామ్ అంటే ఇవి కాదని చార్ ధామ్ అనేది 4యుగాలకు సంబంధించినదని,అవి సత్యయుగ(బద్రీనాథ్),త్రేతా యుగ (రామేశ్వరం),ద్వాపర యుగ (ద్వారక) ,కలియుగ(పూరి)అని వీటి గురించి వారిని అడగగా వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో నిజమైన అఘోరాలు కాదని తెలిసి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.అమాయక హిందు ప్రజలను మోసంచేస్తు డబ్బులు దోచుకోవడానికి ఇలాంటి శిఖండి అఘోరాలు ,బాబాలు ప్రతిచోట ఉన్నారని,ఇలాంటి దొంగ బాబాలు,అఘోరాల నుండి జాగ్రత్తగా ఉండాలని ఆలయ పూజారి భక్తులకు విజ్ఞప్తి చేసారు.

# దుర్గం చెరువు గ్రామంలోఉచిత వైద్య శిబిరం

**మోమిన్ పెట్ జులై 12 ప్రజా జ్యోతి** అనారోగ్యముతో బాధపడుతున్న రోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు సోమవారం మండల్ పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో వధువు సంఘం చర్చ్ పాస్టర్ స్టాలిన్ పాస్టర్ రాజు. సంఘ పెద్దల ఆధ్వర్యంలో దుర్గం చెరువు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ





వర్షాకాలాన్ని పురస్కరించుకొని అనారోగ్యముతో ఉన్న రోగులను కచ్చితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో దుర్గం చెరువు గ్రామ ప్రజలు అందరూ ఉచిత వధువు సంఘం నుంచి తీసుకొచ్చిన పెద్దలకు మా గ్రామానికి వచ్చి మా ఆరోగ్యాల గురించి తెలుసుకొని రోగాలకు మందులు ఇప్పించడం జరిగింది కంటి అద్దాలు అదేవిధంగా వివిధ రోగాల గురించి పరీక్షించడం



జరిగింది అని గ్రామస్తులు ఎంతో కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న పై దాడికి నిరసనగా కవిత దిష్టిబొమ్మ దగ్ధం

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 14(ప్రజా జ్యోతి):** బీసీ వర్గాల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై , తీన్మార్ మల్లన్న కార్యాలయం పై ఆదివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో వారి అనుచరులతో తీన్మార్ మల్లన్న పై దాడికి నిరసనగా వికారాబాద్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షుడు ఘనపురం శ్రీనివాస్, ఆధ్వర్యంలో జిల్లాలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మను దగ్ధం చేసి కల్వకుంట్ల కవితకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. అనంతరం తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఘనపురం శ్రీనివాస్ మాట్లాడుతూ. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సబ్బండ వర్గాల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై, మల్లన్న కార్యాలయం క్యూ న్యూస్ ఆఫీస్ పై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి



అనుచరులతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. గతంలో నయుం ముఠాలో పనిచేసినటువంటి కొందరు వ్యక్తులచే మల్లన్నను హతమార్చేందుకు ప్రయత్నం చేసిన సందర్భంలో గన్మెన్ వ్యవహరించిన తీరును ప్రశంసించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలలో తప్పేమీ లేదని కంచం పొత్తు, మంచం పొత్తు, అనే పదాలకు, కవిత నాన్నను అడిగి అర్థాలు తెలుకోవాలని, కనీస అవగాహన లేక అవగాహన రాహిత్యంతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ లో ఎవరు పట్టించుకోవడంలేదని మనుగడ కోసం ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే, ఊరుకునేది లేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన అడ్డుకొని తీరుతామని ఖబర్దార్ కవిత అని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న కల్వకుంట్ల కవిత శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం పరిగి నియోజకవర్గం ఇంచార్జ్ వేమన్న , వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ జగదీష్ చారి , వికారాబాద్ మండల అధ్యక్షుడు ఏం సంతోష్ , నవాబు పెట్ అధ్యక్షుడు కె.హరీష్ , ఫయాజ్ , కార్తీక్ , మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి



**దౌల్తాబాద్ జులై, 14(ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా సోమవారం రోజున దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సూచించారు రాబోయే కాలంలో పర్యావరణమే మనల్ని రక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీహరి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగం వీరన్న, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, సాయిలు, బీములు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరుణ దేవుని జాతర





**మోమిన్ పెట్ జూలై 12 ప్రజా జ్యోతి** రైతులు పంటలు వేసుకుని వర్షాలు లేక రైతులందరూ వరణ దేవుని కోసం గంప జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు సోమవారం మండల పరిధిలోని దుర్గా చెరువు గ్రామంలో రైతులందరూ కలిసి గంప జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ వర్షాకాలం ఖరీఫ్ సీజన్లో రైతులందరూ విత్తనాలు వేసుకొని వరుణ దేవుని కోసం ఎదురుచూస్తూ వర్షాలు పడక వర్ణ దేవుని వేడుకుంటే వర్షాలు వస్తాయని నమ్మకంతో రైతులు ఉక్కుమ్మడిగా గంప జాతర కార్యక్రమాన్ని చేశారు అక్కడున్న శివలింగాన్ని అభిషేకాలు నిర్వహించారు శివునిపై అభిషేకం చేస్తే గంగాదేవి ఉత్పన్నమై రైతులకు మేలు చేస్తుందనే నమ్మకముతో అంగారంగా వైభోగంగా అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి విట్టల్ రెడ్డి రామయ్య సందీప్ రెడ్డి గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దిశ కమిటీ మెంబెర్ గా మిట్ట పరమేశ్వర్ రెడ్డి నియమకం



**పరిగి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి దిశా కమిటీ సభ్యులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు. డా. కొప్పుల రాజశేఖర్ రెడ్డి స్థానంలో పరిగి ప్రాంతానికి చెందిన చీలాపూర్ మిట్ట పరమేశ్వర్ రెడ్డి ని దిశా కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా మిట్ట పరమేశ్వర్ రెడ్డి దిశా కమిటీ సభ్యులుగా నియమించి నందుకు సంతోషంగా వుందని, అదేవిధంగా తన పై నమ్మకంతో ఈ బాద్యత అప్పగించిన చెవేళ్ల భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.

## ప్రభుత్వ భూములలో నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా

**మదనపల్లిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు**

**- శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**





రాజేంద్రనగర్, జూలై 14 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లిలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 50లో అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని ఫిర్యాదు రావడంతో సోమవారం తహసిల్దార్ రవీందర్ దత్ ఆదేశాలతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ జెసిబిల సాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించిన అక్రమ కట్టడాలు కట్టిన కఠిన చర్యలు తప్పవన్నారు. మదనపల్లి లోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 50 లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు రావడం వెంటనే ఆర్ఐ పంపించి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయడం జరిగిందన్నారు. కూల్చి వేసిన ప్రాంతంలో మరోసారి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించిన, అక్రమ కట్టడాలు కట్టిన ఆక్రమించిన నేరుగా శంషాబాద్ తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్లను విడుదల చేయాలి

**తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట కమిటీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బండి అజయ్**



కూకట్ పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) :కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట కమిటీ గ్రేటర్ హైదరాబాద్, (కూకట్ పల్లి) అధ్యక్షుడు బండి అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కూకట్ పల్లిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరంఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వం విద్యార్థులక్కు స్కాలర్షిప్ల ఇవ్వలేదని, వెంటనే కాంగ్రెస ప్రభుత్వం పేద ప్రజలకు స్కాలర్షిప్ లు ఇవ్వాలని, ఈ బిల్లు వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి, పార్లమెంట్లో బిల్ పాస్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ స్టీవెన్, జనరల్ సెక్రెటరీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# నాగసముందర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



**400 చదరపు అడుగుల కంటే తక్కువ,600 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలం ఉండరాదు,**

**ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలి,**

**నాగసముందర్ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,**

ధారూర్ జులై 14(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని నాగసముందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. సోమవారం మండల పరిధిలోని నాగసముందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ జనారల్ సెక్రెటరీ లాల్ మహ్మద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేశం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణాలకు ముగ్గు వేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్మాట్లాడుతూ... గ్రామ పంచాయతీకి మొత్తం 17 ఇండ్లు మంజూరయ్యాయని, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు నాలుగు విడతలలో బిల్లులు వస్తాయని స్పష్టం చేశారు. బేస్మిట్ పూర్తయిన తర్వాత ఒక లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ గోడలు నిర్మాణం పూర్తయిన తర్వాత ఒక లక్ష రూపాయలు,

స్లాబ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రెండు లక్షలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన ఒక లక్ష రూపాయలు, మొత్తం 5 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్ లో జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికారాబాద్‌కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

**- ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ**



వికారాబాద్ ప్రతినిధి జూలై 14(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్స్ పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ అన్నారు. మంగళవారం వికారాబాద్ కు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా సోమవారం వికారాబాద్ లోని అతిథి గృహంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ మాట్లాడుతూ....గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు, వితంతువులకు,వృద్ధులకు పెన్షన్స్ పెంచుతామని పెట్టారు. కానీ నేటికీ పెంచకపోవడంతో వచ్చే నెల (ఆగస్టు) 13న హైదరాబాద్ లో మహాధర్నా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు.వృద్దులకు,వితంతువులకు రూ.4000, వికలాంగులకు రూ.6000 పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్ లేదని అంటున్న తరుణంలో ఎమ్మెల్యేల, ఎంపీ లకు జీతాలు ఎందుకు ఆగడం లేదని ప్రశ్నించారు. కోట్లు ఖర్చు చేసి అందాల పోటీలకు ఖర్చు ఎలా పెట్టారని అన్నారు. వికలాంగుల, వృద్ధులు, వితంతువులకు పెన్షన్స్ పెంచాలని సన్నాహక సమావేశాన్ని నేడు వికారాబాద్ లోని సత్యభారతి ఫంక్షన్ హాల్లో ఉంటుందని, ఆ సన్నాహక సమావేశానికి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ ఎచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య, జిల్లా అధ్యక్షుడు శ్యామ్, నాయకులు పుష్పరాని, పద్మమ్మ, సునీత, రాజు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి

**ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ**



పరిగి, జూలై 14 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం మంచన్ పల్లి గ్రామంలో 273 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా కబ్జా చేసి 40 ఫీట్ల రోడ్డు నిర్మించారు. దీనిని గ్రామస్తులు, పలు ప్రజా సంఘుల నాయకులు గుర్తించి జూన్ నెలల్లో 28 న పూడూరు మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ తహశీల్దార్ పట్టించుకోకపోవడంతో సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రం అందించారు.దీనిపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పలు ప్రజా సంఘాల నాయకులు మంచన పల్లి భీమ్ రాజ్, అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నరేష్, మక్తల సింగం, సాయి, రావి, శ్రీశైలం, నర్సింలు ,శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.



# ట్రంక్ లైన్ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలి

**ట్రంక్ లైన్ పనులపై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



మహేశ్వరం, జులై 14,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రస్తుతం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి," అని అధికారులను ఆదేశించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో ఆరు చోట్ల ట్రంక్ లైన్ పనులు సాగుతున్నాయని, వీటి కోసం రూ 5611 కోట్లు నిధులు ఖర్చువుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ ప్రాంతాల్లో ట్రంక్ లైన్ పనుల పురోగతిపై సమీక్షించి, అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఎన్‌డిపి నాలా డీఈ అనురాధ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిఈ వేణుగోపాల్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వెంకన్న, వర్క్ ఇన్స్పెక్టర్లు, మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**ఎమ్మెల్యేకు వెల్ఫేర్ సభ్యుల వినతి**



కూకట్ పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని బి.బ్లాక్ రోడ్ నెంబర్ 01,02 లలో పొంగిపోరలుతున్న భూగర్భ డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలంటూ సోమవారం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి సమక్షంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకేపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందిస్తూ విజ్ఞప్తి చేశారు. నూతన భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయడం ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చంద్ర రెడ్డి ఎమ్మెల్యే కు వివరించారు. సమస్యను సంబంధిత విభాగం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించాలన్న ఆదేశాలను జారీ చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్ , నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



కూకట్ పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడు ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించే మనసున్న డా. మల్లు రవి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డా. మల్లు రవి ఆయన నివాసానికి వెళ్లి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని దీవెనలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సుంకన్న తదితరులు.

## వియాన్ ప్రాపర్టీస్ నూతన ప్రాజెక్ట్ వియాన్ మ్రిదా ప్రారంభం




బంజారాహిల్స్,జులై14(ప్రజాజ్యోతి) : వియాన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ తమ సరికొత్త నివాస ప్రాజెక్ట్ అయిన వియాన్ మ్రిదాను ప్రకటించింది. ఈ కార్యక్రమంలో వియాన్ ప్రాపర్టీస్, ఇరా రియాలిటీ ల సంయుక్త ప్రాజెక్టును అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ నిర్మాణ రంగంలోని ఈ రెండు విశ్వసనీయ సంస్థలు ఇప్పుడు 'ఇరా వియాన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్'గా ఒక్కటయ్యాయన్నారు. వియాన్ మ్రిదా కొల్లూరులో నయా ల్యాండ్‌మార్క్ వియాన్ మ్రిదా, రెరా ఆమోదం పొందిన ప్రాజెక్ట్. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొల్లూరులో ఇది ఉంది. వినూత్న నిర్మాణ శైలి, ఆధునిక సౌకర్యాలు, మరియు అద్భుతమైన కనెక్టివిటీల కలయిక ఈ ప్రాజెక్టు. ఇది దక్షిణ భారతదేశంలోనే మొదటి 'స్టెప్డ్ ఎలివేషన్' ప్రాజెక్ట్. ఇది చూడటానికి చాలా అద్భుతంగా కనిపించడమే కాకుండా, అన్ని రకాలుగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్ట్ 2.62 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో ఒకే ఒక అద్భుతమైన టవర్ ఉంది. 2 మరియు 3 బి హెచ్ కె 356 ప్రీమియం అపార్ట్‌మెంట్‌లతో నిర్మితమైంది. గ్రౌండ్ మరియు ముప్పై రెండు అంతస్తుల ఈ భవనం, ఒకే టవర్‌లో ఉన్న ప్రత్యేకమైన స్టెప్డ్ ఎలివేషన్ కారణంగా, 270 డిగ్రీల దృశ్యాలను చూడవచ్చు. 8 అడుగుల వెడల్పు గల బాల్కనీలు, 10 అడుగుల కారిడార్‌లు సూర్యరశ్మి, స్వచ్ఛమైన గాలి పుష్కలంగా ఇంట్లోకి వచ్చేలా చేస్తాయి. రెండు అంతస్తుల పార్కింగ్, 100 అడుగుల రోడ్డుకు సులభమైన యాక్సెస్‌తో, ఈ డిజైన్ సౌకర్యం విషయంలో ఎలాంటి రాజీ పడకుండానే సౌలభ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. నాలుగు అంతస్తుల్లో ఉన్న క్లబ్‌హౌస్, 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో సిద్ధం చేసిన అధునాతన జీవనశైలి సౌకర్యాలు, అన్ని వయసుల వారి అవసరాలను తీరుస్తాయన్నారు. వియాన్ మ్రిదా... ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నియో పోలిస్‌లతో పాటు, అగ్రశ్రేణి విద్యాసంస్థలు, ఆసుపత్రులు, మరియు ప్రధాన రహదారులకు దగ్గరగా వ్యూహాత్మక ప్రాంతంలో ఉంది. ఇది హైదరాబాద్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న శివారు ప్రాంతంలో నివాస జీవన ప్రమాణాలను కొత్తగా నిర్వచించనుందన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు అద్దం పట్టేలా బోనాలు

**ఉజ్జయిని అమ్మవారి కటాక్షంతోనే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) : బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని, బోనాల పండుగను నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్ సుధాం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అరుణ్ గౌడ్, బాల, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ ఆలయ ప్రహరీ గోడ, దిమ్మె నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్, జులై 14 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని పురాతన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో నిర్మిస్తున్న ఆలయ నూతన ప్రహరీగోడ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కొరకు జరుగుతున్న దిమ్మె పనులను సోమవారం స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సింగజోగి రామేశ్వర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, జె.ప్రేమ్ కుమార్, దిట్టకవి గౌతమ్, మొహమ్మద్ బాబా, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జులై 14,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం కందుకూరు మండలాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.ఆమె మాట్లాడుతూ, 2024 ఏప్రిల్ నుండి ఆగస్టు 2024 వరకు మహేశ్వరం మండలానికి చెందిన 982 సంఘాలకు కోటి రూపాయల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా కందుకూరు మండలానికి చెందిన 1,152 సంఘాలకు రూ. 1.09 కోట్లు వడ్డీ లేని రుణాలుగా అందించామని తెలిపారు.అలాగే, 2025 ఏప్రిల్ నుండి జూలై వరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బ్యాంకు రుణాల కింద 285 సంఘాలకు రూ. 16 కోట్లు రుణాలు మంజూరు కావడంతో, ఈ చర్యలు మహిళల ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కే. సత్యనారాయణ, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నేత అక్రమ మైనింగ్

### ట్రెస్ పాస్ చేసి రైతు పొలంలో దౌర్జన్యంగా మైనింగ్

### బాధిత రైతు ఎక్కడ ఫిర్యాదు చేసిన పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

### జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా నేనేం చేయగలను అంటున్నాడని రైతు ఆవేదన

### మీడియా ముందు గోడువెల్లబోసుకున్న బాధిత రైతు ఎండి ఖలీల్



వికారాబాద్ ప్రతినిధి, జులై14(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని అంతారం గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకుడు తమ పై దౌర్జన్యానికి దిగుతున్నారని,తమ భూమిలో నుంచి అక్రమంగా మట్టి తరలింపు చర్యలకు పాల్పడుతున్నారని రైతు ఖలీల్ ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు ఎం.డి ఖలీల్ మాట్లాడుతూ...తన స్వగ్రామం వికారాబాద్ మండలం సర్పంపల్లి గ్రామం అని, తాను ధారూర్ మండలంలోని అంతారంగ్రామంలో భూమి కొనుగోలు చేశామని అన్నారు. అంతారం గ్రామంలో 29,30,31,33 సర్వే నంబర్ లో 23 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశామని అన్నారు. అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘువీరారెడ్డి తమ పొలంలో అక్రమంగా జేసీబీలు పెట్టి తవ్వి రోడ్ల కోసం మట్టి తరలింపు చేస్తున్నారని ఆరోపించారు. అతని పై ఎన్నో సార్లు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన, కలెక్టర్ కు విన్నవించుకున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అధికార పార్టీలో ఉండి ఎం చేసిన నడుస్తుందా అని ప్రశ్నించారు.రఘు వీరారెడ్డి పై గత ఏడు సంవత్సరాలుగా దారూర్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు అయిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.



తమ పొలంలో జెసిబి లతో మట్టి తవ్వి లారీలను తరలిస్తున్నారు అని డయల్ 100 కు కాల్ చేస్తే తాత్కాలికంగా వాహనాలను అక్కడ నుంచి తరలించి ఎలాంటి కేసులు నమోదు చేయకుండా వదిలి పెడుతున్నారని చెప్పారు. కేసులు నమోదు చేయండి అని పోలీసులకు ఫిర్యాదు చేస్తే మా చేతులలో ఏమి లేదని మాపై ప్రెషర్ ఉందని దారూర్ పోలీసులు సమాధానం ఇస్తున్నారని రైతు ఖలీల్ మీడియా ముందు వివరించారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే నేనేమి చేయగలను చెప్పండి అని చేతులెత్తేస్తున్నాడని రైతు ఆరోపించాడు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం చేష్టలుడిగి చూస్తుందని అధికార పార్టీ నాయకుని ఆగడాన్ని అడ్డుకోవాలని తమ భూమి జోలికి రాకుండా చూడాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఈ సందర్భంగా మిడియా ద్వార కోరారు.

తనపై తప్పుడు ఆరోపణలు తగవు: రఘువీరా రెడ్డి

తన పై తప్పుడు ఆరోపణలు తగవని రఘువీరా రెడ్డి వివరణ ఇచ్చారు. తనను రాజకీయంగా ఎదుర్కొలేక ఆరోపణలు చేస్తున్నారని మట్టి తరలింపు చేసేది. ప్రభుత్వ రోడ్డు వేసేందుకు అది కూడా తాను కాదని వికారాబాద్ కు చెందిన ఒక కాంట్రాక్టర్ అని వివరణ ఇచ్చారు.

# ఆషాడ మాసంలో మెహేంది కార్యక్రమములో పాల్గొన్న వి పూజిత జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి): ఆషాడ మాసం సందర్భంగా మహిళలకు మెహేంది కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ హైదరాబాద్ సనాతన మహతి వారి ఆధ్వర్యంలో శారద నగర్ బృందా వనం పార్క్ లో మెహేంది కార్యక్రమానికి స్థానిక మహిళలందరూ పాల్గొని వారి చేతులకు గోరింటాకు పెట్టుకోవడం జరిగింది తరతరాలుగా ఆషాడ మాసంలో మహిళలకు చేతికి గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులైన పూజిత జగదీశ్వర్ గౌడ్ కార్పోరేటర్ ఈ సందర్భంగా పూజిత మేడం మాట్లాడుతూ...

ఇలాంటి గోరింటాకు సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషమని మన సంప్రదాయాలను మర్చిపోకుండా ఇలా చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు అంతేకాకుండా మహిళలు వివిధ ఆట పోటీల్లో విజేతలుగా నిల్చున్న వారికి బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమం కి స్థానిక మహిళలు పెద్ద ఎత్తున




పాల్గొన్నారు ఈ కార్యక్రమం నిర్వహించిన లైన్స్ క్లబ్ హైదరాబాద్ - సనాతన మహతి కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# పెండింగ్ ఫీజుల కోసం రోడ్డు ఎక్కిన విద్యార్థులు

### హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై విద్యార్థుల ధర్నా

### ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

### పెండింగ్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్న విద్యార్థులు







**చేవెళ్ల జూలై 14(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరీ అరుణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్ ఫీజు రియం బర్స్మెంట్ కోసం హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై విద్యార్థిని విద్యార్థులు బైఠాయించి రాస్తారోక నిర్వహించారు. రోడ్డుకిరువైపులా వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు విద్యార్థుల అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 ఏండ్లుగా పెండింగ్స్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శి ంచారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపో వడంతో ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన నిధులపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలోకి వస్తే విద్యారంగానికి పెద్ద పీట వేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో మాత్రం శూన్యమన్నారు. నేటికీ రాష్ట్రంలో విద్యా రంగానికి మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్య వ్యవస్థ పట్ల చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ఎండి సమీర్, యశ్వంత్ ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, మాల చందు, బేగరి తేజ, చిరంజీవి, ప్రశాంత్, సోఫియాన్, మోసిన్ అజార్, వంశీ, సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేత్తనం ఇప్పించిన

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**శేరిలింగంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి ఏరియా ఇంద్ర నగర్ లో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికులు, బిల్డింగ్ మేస్త్రి సురేష్ దగ్గర కార్మికులు సత్తి, బోలు, చోటు, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి  భవన నిర్మాణ పనులు చేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల భవన నిర్మాణం మేస్త్రి సురేష్... ఆ ముగ్గురు కార్మికులకు ఈ సంవత్సరం మార్చ్ నెల రావలసిన వేతనం మొత్తం (ఒక లక్ష డేభై) వేలు 1,70,000/–వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు భవన నిర్మాణ మేస్త్రి సురేష్ ని ఎన్నిసార్లు అడిగినా ఈ ముగ్గురి కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వాళ్లను ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ పట్టించుకోక పోవడంతో,అడిగి విసుగు చెందిన కార్మికులు.. సత్తి, బోలు, చోటు, ఆ ముగ్గురు కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి భవన నిర్మాణ కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..

వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి భవన నిర్మాణ మేస్త్రి సురేష్ దగ్గరికి బయలుదేరి మేస్త్రి సురేష్ తో పలుమార్లు చర్చించి కార్మికులకు రావలసిన వేత్తనం మార్చ్ నెల (ఒక్కలక్ష డెబ్బై) వేల రూపాయలు.. 1,70,000/– వేల రూపాయలు ఇప్పించడం జరిగింది...

భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు..!



**నందిగామ, జూలై 14(ప్రజాజ్యోతి):** నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# సీవీ రెడ్డి  ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ అకాడమీక్ ను ప్రారంభించిన  కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి






**మహేశ్వరం, జులై 14,(ప్రజా కలం)** దిల్సుఖ్నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న (సీవీ రెడ్డి ) సీవీ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ అకాడమీక్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, కళ్యాణ్,పెద్దవూర సైదులు, జంగారెడ్డి ,శ్రీధర్ డైరెక్టర్లు వెంకట్ చోళ, మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిటైల్ మార్కెట్‌లో అంగరంగ వైభవంగా బోనాల జాతర



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ , జులై .14 (ప్రజా జ్యోతి ):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాలు బోయినపల్లి మార్కెట్ యార్డ్ వద్ద వున్నా రిటైల్ మార్కెట్ కనకదుర్గమ్మ ఆలయం లో మక్కా ల సత్య నారాయణ అద్వర్యం లో అంగరంగ వైభవంగా జరిగాయి ,ఈ బోనాల ఉత్సవాల కు ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ముఖ్య అతిధిగా ఫల్గుణి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఫలహారం బండిని ప్రారంభించారు, ఎంతో భక్తిశ్రద్ధలతో తయారు చేసిన బోనాల ను భక్తులు నెత్తిన పెట్టుకుని శివశక్తుల పోనకాలు, ఒగ్గుకళా కారుల నృ త్యాలతో డప్పుచప్పుల్లతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించు కున్నారు. భక్తులకు ఎలాంటిఇబ్బందులు కలుగకుండా ఆలయ ఛైర్మెన్ సత్యనారాయణ ఉత్సవ ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

# షాబాద్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను తొలగించాలని

# గ్రామస్తుల ధర్నా

### పిడి యస్ యు,గ్రామస్తుల ధర్నా పట్ల స్పందించిన విద్యాశాఖ

### కలెక్టర్ ఆదేశానుసారం హెచ్ ఏం గోవిందును ట్రాన్స్ఫర్ చేసిన డీఈఓ

### విద్యార్థి సంఘాల పోరాటానికి దక్కిన ఫలితం





షాబాద్ జులై 14 (ప్రజా జ్యోతి) షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల హెడ్‌మాస్టర్ గోవింద్‌ను సస్పెండ్ చేయాలని గ్రామస్తులు,విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఆరవ తరగతి విద్యార్థి మీద బూటుతో తన్నడం, శారీరక దాడి చేయడం వంటి తీవ్ర ఆరోపణల నేపథ్యంలో స్థానికంగా ఉద్భవించిన నిరసనల ఫలితంగా ఈ చర్య తీసుకోబడింది.ఈ ఘటనపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడి యస్ యు,ఎబివిపి, గ్రామస్తులు కలిసి పాఠశాల ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పిడి యస్ యు రాష్ట్ర కార్యదర్శి వై.గీత,ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ హెడ్‌మాస్టర్ గోవింద్‌ను కేవలం ట్రాన్స్ఫర్ చేయడం తగదని, అతన్ని శాశ్వతంగా విధుల నుండి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఈ విషయం పై విద్యా కమిషన్ చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డికి కూడా పోస్ట్ ద్వారా ఫిర్యాదు పంపినట్టు సంఘం వెల్లడిం చింది.అయితే పి డి యస్ యు నేతలు,చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు న్యాలట అశోక్, ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, నాయకుడు మ్యాతరి అశోక్లు మాట్లాడుతూ,కేవలం ట్రాన్స్ఫర్ చేస్తే సరిపోదని,శాశ్వత సస్పెన్షన్తో పాటు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన శిక్షా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా తెలిపారు.గ్రామస్తులందరూ కలిసి జి హెచ్ యంను తొలగించాలని రంగారెడ్డి జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేత.

**గ్రామస్తుల ధర్నా పట్ల స్పందించిన విద్యాశాఖ**

ఈ సందర్భగా గ్రామస్తులు మాటాడుతూ.. పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులు,ఎన్ సి సి విద్యార్థు లకు వచ్చిన ప్రభుత్వ సాయం, పాఠశాల ఫర్నిచర్, పాత పుస్తకాల విక్రయాలు, స్కూల్ స్కావెంజర్ జీతం లాక్కోవడం వంటి అంశాలలో తీవ్రమైన అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గోవింద్ మహిళా ఉపాధ్యాయులను మరుగుదొడ్లు వాడటానికీ నెలకు రూ.150 చెల్లించాల్సిందిగా బెదిరించేవాడన్న ఆరోపణలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. గతంలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో కూడా గోవింద్‌పై కేసు నమోదయ్యిందని, స్థానికు లు పేర్కొన్నారు. ఆడవారిని తక్కువగా చూడటం, వ్యతిరేకంగా ప్రవర్తించడం, ఆయనకు క్రిమినల్ మైండ్‌సెట్ ఉన్నట్టు విద్యార్థి సంఘాలు మండి పడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు మాట్లాడుతూ... షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థిపై హెచ్ఎం చేయి చేసుకున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పాఠశాలను సందర్శించి వివరాలు తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో కూడా హెచ్ఎంపై పలు ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని,వాటిపై కూడా విచారణ జరిపిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని హెచ్ఎం గోవింద్ ను ఇక్కడి నుంచి ట్రాన్సఫర్ చేస్తున్నట్లు తెలిపారు. అతడి స్థానంలో మరో ఉపాధ్యాయుడు బాలరాజు కి ఇంచార్జి బాధ్యతలు అప్పగించనున్నట్లు చెప్పారు. అనంరతం షాబాద్ కేజీబీవీ పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలను డీఈఓ సందర్శించారు.బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని గ్రామస్తులు డీఈఓకు వినతిపత్రం అందజేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన, సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులకు అర్థమయ్యే రితీలో పాఠాలు బోధించి,ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు.ఆయన వెంట ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, సిబ్బంది,గ్రామస్తులు, తదితరులున్నారు.

# పిల్లల్లో వ్యవసాయంపై అవగాహన కలిగించే వినూత్న ప్రయత్నం

### శ్రీనివాస హైస్కూల్ ముందడుగు

### అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న శ్రీనివాస హైస్కూల్

మహేశ్వరం, జులై 14,(ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస మోడల్ హైస్కూల్ విద్యార్థులను తరగతి గదుల్లోనే కాకుండా నేరుగా పొలాలకు తీసుకెళ్లి, వ్యవసాయానికి సంబంధించిన అనుభవాలను ప్రత్యక్షంగా చూపించే ప్రత్యేక కార్యక్రమాన్ని పాఠశాల నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు వరి నాట్లు వేసే





విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులు పడే కష్టాలు, పంటల పండే కాలం, మనం తినే కూరగాయలు, బియ్యం, పప్పు, ఉప్పు వంటి నిత్యవసర వస్తువుల యొక్క ఉత్పత్తి ప్రక్రియపై బోధనలు అందించబడ్డాయి పిల్లలు మట్టిలో ముంచి నాట్లు వేస్తూ ఆనందించారు. రైతులు పొలాల్లో ఎలా భోజనం చేస్తారో అనుభవం కలిగించేందుకు విద్యార్థులందరూ పొలంలోనే భోజనం



చేయడం మరో విశేషంగా నిలిచింది. ఇది విద్యార్థుల్లో గ్రామీణ జీవన శైలిపై అవగాహనను పెంపొందించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లక్కరాజు శ్రీనివాసరావు , ప్రిన్సిపాల్ శ్రీమతి లక్కరాజు రాధిక , ఇన్‌చార్జ్ శ్రీమతి నీళ్ల సౌజన్య పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.

# నిర్బంధాల మధ్య పండుగల నిర్వహణ సరికాదు

తిరుమలగిరి జూలై 14 (ప్రజా జ్యోతి) నిర్బంధాల మధ్య పండుగలు జరపడం సరికాదని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సోమవారం ఆయన సికింద్రాబాద్ లోని మహంకాళి ఆలయం వద్ద పర్యటించారు.ఆదివారం బోనాల సందర్భంగా అమ్మవారి దర్శనం సమయంలో భక్తులు ఎదుర్కొన్న ఇబ్బందులను పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మీడియాతో మాట్లాడుతు నిర్బంధాల మధ్య పండుగలు,జాతరలను నిర్వహించడం వలన భక్తులు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. భక్తులు సంతోషంగా భక్తి శ్రద్ధలతో పండుగలు జరుపుకునేలా స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.2014నుండి భక్తులు ఎలాంటి ఇబ్బందులు,అసౌకర్యానికి గురికాకుండా బోనాల ఉత్సవాలను ఘనంగా, సంతోషంగా జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేస్తు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.గంటల తరబడి భక్తులను దర్శనం కోసం వెళ్లకుండా అడ్డుకోవడం,సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుచుకోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.అమ్మవారికి తొలిపూజ,హారతిని కూడా సకాలంలో నిర్వహించకపోవడాన్ని ఎమ్మెల్యే తప్పు పట్టారు .అమ్మవారి దర్శనం,బోనాల సమర్పించేందుకు లక్షలాదిమంది భక్తులు వస్తారని వారు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు,ప్రభుత్వంపై ఉందన్నారు.జాతర నిర్వహణ,ఏర్పాట్లలో భాగస్వాములైన దేవాదాయ,పోలీసు,ట్రాఫిక్,జి హెచ్ ఎం సి,రెవెన్యూ,వాటర్ వర్క్స్,ఎలక్ట్రికల్,హెల్త్ తదితర శాఖల అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు,సిబ్బంది,భక్తులకు సేవలందించిన వాలంటీర్ లు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,శ్రీహరి,మహేష్ యాదవ్,మహేందర్ తదితరులు ఉన్నారు.



# ఆషాడం మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, జూలై 14,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాపూర్‌లోని సాయి నగర్‌లో భక్తిశ్రద్ధలతో తొట్టెల ఊరేగింపు పలారం బండి ఉత్సవం నిర్వహించారు. భాను సన్నీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ ఉత్సవంలో టీపీసీసీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అభివాదం పలికిన ఆయన, ఉత్సవాన్ని నిర్వహించిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాను ప్రసాద్, సన్నీ, రాజు, రాజేష్ ఠాకూర్, వినయ్, రాహుల్ తదితరులు పాల్గొని ఉత్సవాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు. డప్పుల ధ్వని, జానపద కళారూపాలతో ఊరేగింపు ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఈ ఉత్సవాన్ని ఘనవంతం చేశారు.





# రోడ్డు ప్రమాద ఘటనలో వ్యక్తి మృతి

చేవెళ్ల జూలై 14(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండల పరిధిలోని చన్వెల్లి గ్రామానికి చెందిన తలారి నర్సి ములు వయస్సు 38, సంవత్సరాలు రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. ఆదివారం రాత్రి చన్వెల్లి గ్రామం నుంచి చేవెళ్ల కు వస్తుండగా మార్గ మధ్యలో పామెన గేటు సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గర ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం. చన్వెల్లి గ్రామానికి చెందిన తలారి నర్సింలు చేవెళ్లకి వస్తుండగా పామెన గేటు సమీపంలోని భారత్ పెట్రోల్ బంకు దగ్గర ముందుగా వెళుతున్న టోయటో ఇన్నోవా కార్ టీ ఎస్ 11 ఈఈ 8454 ఎలాంటి ఇండికేషన్ లేకు ండా సడన్ బ్రేక్ వేయడంతో వెనకాల వెళుతున్న తలారి నర్సింలు హీరో హోండా ప్యాషన్ బైక్ ఏపీ 28డిసి 2248 ఆగిన ఇన్నోవను ఢీ కొంది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న తలారి నర్సిములు తమ్ముడు బాలకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని తీవ్ర రక్త గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న నర్సింలు చేవెళ్ళలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే నర్సింలుమరణించాడని తెలిపారు. అయితే ఈ ఘటనపై బాలకృష్ణ చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని చేవెళ్ల పోలీసులు పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో లబ్ది

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ జూలై 14(ప్రజా జ్యోతి ప్రతినిధి ప్రతి పేదవారికి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు బాధిత భర్త రామకృష్ణ ఒక లక్ష 50, వేల రూపాయల ఎల్.ఓ.సీ. అందజేశారు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ నివాసం ఉండే చంద్రావతి కిడ్నీ సమస్యలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి ఒక లక్ష యాభై వేల రూపాయలు ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో నాగోల్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు చెక్కుల పంపిణీ



ఎల్బీనగర్ జూలై 14(ప్రజా జ్యోతి ప్రతినిధి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో బోనాల పండుగ ఉత్సవాలకు సంబంధించి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించే ప్రక్రియలో భాగంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని దేవాలయాలకు నిధులను మంజూరు అయిన సంబంధించిన చెక్కులను స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి మరియు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై దేవాలయాల కమిటీలకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

# ఈ స్థలం కమ్మరి లక్ష్మయ్య దా లేక మహేందర్ దా ఎవరిది...?

### నాకు న్యాయం చేయాలి కమ్మరి లక్ష్మయ్య

### ఈ స్థలం కమ్మరి లక్ష్మయ్య దే అంటున్న మాజీ సర్పంచ్ గ్రామస్తులు

### ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారుల మౌనం

**మహేశ్వరం,జులై 14,(ప్రజా జ్యోతి)** ఈ స్థలం కమ్మరి లక్ష్మయ్య దా లేక మహేందర్ దా ఎవరిది...? అనేది ప్రశ్నగా మిగిలింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం జెత్వారం గ్రామంలో గత 25 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ హయాంలో గ్రామంలోని కొంత మందికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చారు. అందులో ఒకరు కమ్మరి లక్ష్మయ్య అతనికి ఎనిమిది మంది సంతానం అందులో ఆరుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఊరు విడిచి హైదరాబాదుకు బతుకు దెరువు కోసం హైదరాబాద్ కు వెళ్లారు. వెళ్లిన రెండు సంవత్సరాల తరవాత గ్రామాల్లోకి వచ్చారు. అందులో ఒక కుమారుడు మొదటి నుండి గ్రామంలో జీవనం కొనసాగిస్తున్నాడు అయితే 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన గ్రామ కంఠం భూమి ఇల్లు స్థలంలో 175 గజాలు ప్రభుత్వం ఇచ్చిన భూమి ఇప్పుడు ఆ భూమి నాది అంటూ సంఘం మహేందర్ తండ్రి పేరు ముత్యాలు ముందుకు వచ్చాడు అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని మాజీ సర్పంచి విచారించగా అది నకిలీ పాత్రలు సృష్టించి మహేందర్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారని గ్రామస్తులు కూడా తెలిపారు. 20 సంవత్సరాల క్రితం మాకు ఇచ్చారు. మేము ఎవరికి అమ్మలేదు అది మారుతి మేము ఇల్లు కట్టుకుందాం అని రెండు సంవత్సరాల క్రితం భీస్మెంటు కూడా కట్టామని కమ్మరి లక్ష్మయ్య కోడలు కుమార్తె కుమారులు చెప్పారు. అయితే అప్పుడున్న మాజీ సర్పంచ్ అంజయ్య ఇప్పుడు ఉన్న సెక్రటరీ గ్రామంలో ఉన్న పెద్ద మనుషులు గ్రామ ప్రజలు ఈ స్థలం కమ్మరి లక్ష్మయ్య దే అని చెప్పారు. వెంటనే రెవిన్యూ అధికారులు సిబ్బంది జోక్యం చేసుకొని ఈ భూ సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తుక్కుగూడ మున్సిపాలిటీ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్





**మహేశ్వరం, జులై 14,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామం మరియు తుక్కుగూడ టౌన్ లో నిర్వహించినటువంటి బోనాల ఉత్సవాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు, మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, మాజీ బీజేపీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు కాంటేకర్ మధుమోహన్, శివకుమార్ గౌడ్, రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బోధ యాదగిరి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, గౌరిగే దేవేందర్, రాజు ముదిరాజ్, రవి నాయక్, దేవేందర్ నాయక్, పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వ ప్రోత్సాహం




**షాబాద్ జులై 14 (ప్రజా జ్యోతి)** ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో పీసరి సురేందర్ రెడ్డి కి చెందిన 20 ఎకరాల భూమిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని రైతులు తోటలు, పంటలు పెట్టుకొని ఉంటే భూములు అమ్మే పని ఉండదని సూచించారు. ఆయిల్ పామ్ పంట నలభై ఏళ్ల వరకు దిగుబడి ఇస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు ఎటువంటి నీటి సదుపాయం అందే విధంగా లేదు కాబట్టి, రైతులందరూ తోటలు పెంచితే వర్షాలు పడేఅవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఆయిల్ పామ్ పంట వేసిన తర్వాత మీరు సహజంగా పండించే ఏ పంటలైన అందులో వేసుకోవచ్చని సూచించారు. రంగారెడ్డి జిల్లా పచ్చబడితే తెలంగాణ మొత్తం పచ్చబడుతుందని తెలిపారు. పంటలు పండిస్తే వచ్చే ఆనందం భూములు అమ్మితే రాదని తెలిపారు. ఈ పంటను ఎక్కడ అమ్మాలి అని ఏ రైతు కూడా చింతించవద్దని తెలిపారు. మీ పంట దగ్గరికే వచ్చి కంపెనీవారు మీ పంటను కొనుగోలు చేసుకుని మీ ఖాతాలలో డబ్బులు వేస్తారని తెలిపారు. ఇంతకుముందు ఉన్న పది ఉమ్మడి జిల్లాలలో రెండు సంవత్సరాలలో ముందుగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు . రైతులందరూ సరైన వ్యవసాయం చేయాలని, ఆదాయం వచ్చే పంటలు పండించాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా రైతులు ఏ పంట పండించిన వారికి డ్రిప్పులు అందజేయాలని అధికారులకు తెలియజేశారు. భారతదేశానికి కావలసిన సీడ్ గార్డెన్ తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నామని



తెలిపారు. పామాయిల్ పంట వేసే రైతుకు ప్రతి సంవత్సరం 51 వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. రైతులు పంటను పండించిన తర్వాత దానిని తీసుకువెళ్లి అమ్మే బాధ్యత ప్రభుత్వానిదని తెలిపారు. పంటకు కావలసిన ఫర్టిలైజర్, ఎరువులు, డ్రిప్పులు అందజేస్తామని తెలిపారు. సర్దార్ నగర్ అభివృద్ధి చేయడానికి ఈరోజు కొన్ని నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే కాలె యాదయ్య గుడిమల్కాపూర్ పూల మార్కెట్ ను అజీజ్ నగర్ కు తరలించాలని కోరగా మార్కెట్ కి కావాల్సిన భూమి ఇరిగేషన్ వివరాలు కంప్లీట్ అయిన తర్వాత ముఖ్యమంత్రి తో మాట్లాడి మంజూరు చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంటకు కోతుల బెడద గాని, పందుల బెడద గాని ఉండాలని తెలిపారు.వాతావరణం లో మార్పులు వచ్చినా కానీ ఈ పంటకు ఎటువంటి నష్టం కలగదని తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో దాదాపు 4000 ఎకరాలలో పామాయిల్ పంటను సాగు చేయడానికి రైతులు ముందుకు వచ్చారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏదైనా అవసరం ఉందని మంత్రి దృష్టికి తీసుకు వెళ్తే క్షణం ఆలోచించకుండా దానికి సంబంధించిన అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాషా ఐఏఎస్, జాయింట్ డైరెక్టర్ సంగీత లక్ష్మి, వాల్యూ ఆయిల్ ఎండి రామకృష్ణ, చెవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, షాబాద్ ఎంపీడీవో అపర్ణ,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, పెంటయ్య, తమ్మలి రవీందర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, నాయకులు దండు రాహుల్, చేవెళ్ల స్వామి గౌడ్, పల్లాటి అశ్విని తదితరులు పాల్గొన్నారు

## నాన్నకు రామ్ గూడలో ప్రభుత్వ భూమిని కాపాడాలి సిపిఎం చల్లా శోభన్

**శేరిలింగంపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని నాన్నకు రామ్ గూడా రవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 149 లో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమినీ కొంతమంది కబ్జాదారులు, రెవెన్యూ అధికారులు కలిసి 59 జీవోను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు. గజం స్థలం దాదాపుగా రెండు లక్షల వరకు ఉన్నందున ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ కబ్జాకోరులో వాలిపోతున్నారు. ఈ ప్రాంతంలో నామమాత్రంగా డబ్బులకు రెగ్యులరైజేషన్ చేసిన అడిగే వారు లేరని సిపిఐఎం శోభన్ తెలిపారు. అట్టి భూమిని పర్యవేక్షించేవారు లేరని ఆయన వాపోయారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ కుంభకోణములో అధికారులు బినామీ గా ఉండి వ్యవహారమంతా చక్కబెడుతున్నారని స్పష్టంగా తెలుస్తుంది. లక్షల రూపాయలు ప్రజల సొమ్మును జీతం రూపంలో జీతం తీసుకుంటున్న రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి ని కాపాడాల్సింది పోయి కబ్జాదారులు సహకరిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రకృతి వనరుల దోపిడీకి




పాల్పడుతున్నారని అన్నారు. వ్యవస్థలు ఇలా అన్ని కుళ్ళిపోయి అవినీతిలో కురుకపోతుంటే ఎవరు కాపాడాలి. ఈ భూమిలో బీసీ హాస్టల్ కు కేటాయించారు అని తెలుస్తుంది.

ఇప్పటికైనా దయచేసి ఈ మొత్తం వ్యవహారం పైన విచారణ చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని రెగ్యులరైజ్ చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమములో సిపిఐఎం శేరిలింగంపల్లి కార్యదర్శి చల్లా శోభన్, కార్యవర్గ సభ్యులు కొంగరి కృష్ణ, వి మాణిక్యం ఎన్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

# కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ



డిప్యూటీ కమిషనర్ కు పుష్పగుచ్ఛేమును అందజేస్తున్న కార్పొరేటర్ హేమ

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 14 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ నూతన డిప్యూటీ కమిషనర్ గా బాధ్యత లు స్వీకరించిన ఆంజనేయులు ని సోమవారం కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ లోని పెండిం గ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు,రానున్న శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ బోనాలు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇక్కట్లు పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

### విజేతలకు బహుమతులు అందచేసిన కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ తిమ్మని గిరీష్



**మహేశ్వరం, జులై 14,(ప్రజా జ్యోతి)** నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ తిమ్మని గిరీష్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామంలో భీమ్ రావు ప్లే గ్రౌండ్కమిటీ ఆధ్వర్యంలో బాలాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ -2 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందచేసిన కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ తిమ్మని గిరీష్, బాల్నింగని జంగయ్య, కొప్పుల రాజు వంగేటి అశ్వినరెడ్డి, చీగిరింత దయాకరరెడ్డి బొర్ర లక్ష్మమాన్, బొర్ర దాస్ శివారెడ్డి నిర్వాహకులు బీంరావ్ ప్లే గ్రౌండ్ కమిటీ నర్సింగ్,శ్రీరాములు, సురేష్, ప్రవీణ్, ప్రశాంత్, నగరత్నం నరేష్, మధు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 7 టీములు పాల్గొనగా దాదాపు నెల రోజులపాటు జరగడం జరిగింది. అందులో మొత్తము 7 టీములు పాల్గొనడం నిన్న జరిగిన ఫైనల్ లో బాలాపూర్ హంటర్ బాలాపూర్ వారియర్స్ ఫైనల్ లో తలపడగా హంటర్ టీం విజేతగా నిలవడం జరిగింది.

## యూపీహెచ్సి లలో మెడికల్ ఆఫీసర్ పదవికి నోటిఫికేషన్

### జిల్లా మెడికల్ ఆఫీసర్ హెలాత్

**జిల్లా కలెక్టరేట్, జులై 14,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లాలో ఎన్యూ హెచ్ఎం కింద యూపిహెచ్సి లలో మెడికల్ ఆఫీసర్ పదవికి నోటిఫికేషన్ ఆర్ సి 1933,ఈ1/,డిఎం హెచ్ఓ, ఆర్ ఆర్,2025 తేదీ: 07.2025 రంగా రెడ్డి జిల్లా (01)సంవత్సరానికి అర్హతగల అభ్యర్థులందరూ తమ దరఖాస్తులను డబ్ల్యుఈఎఫ్ 07- 2025 నుండి 07-2025 తో పాటు బయోడాటాతో పాటు అన్ని సర్టిఫికెట్లతో పాటు అన్ని సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను 1 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు వ్యక్తి ద్వారా లేదా పోస్ట్ ద్వారా జిల్లా మెడికల్ ఆఫీసర్, పివిఎన్ఆర్ రెడ్ జిల్లాలో, పివిఎన్ఆర్ రంగారెడ్డి జిల్లా శివరాంపల్లి, రాజేంద్ర నగర్ 07.2025 సాయంత్రం 5.00 వరకు. దరఖాస్తు ఫారం మార్గదర్శకాలు నోటిఫికేషన్తో పాటు నిబంధనలు షరతుల వివరాలను అధికారిక వెబ్సైట్ ఉంటుందని డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యూ.రంగారెడ్డి .తెలంగాణ .గూవ్ ఇన్ నుండి లోడ్ చేసుకోవాలని తెలిపారు.

## అంగరంగ వైభవంగా మహేశ్వరం బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, జులై 14, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో బోనాల ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మాజీ బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రావణ్, బిజెపి సీనియర్ నాయకులు పరమేష్, పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా యువమోర్చు ఉపాధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, బిజెపి, బీజేవైఎం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేత్తనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి ఏరియా ఇంద్ర నగర్ లో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికులు, బిల్డింగ్ మేస్త్రి సురేష్ దగ్గర కార్మికులు సత్తి, బోలు, చోటు, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి భవన నిర్మాణ పనులు చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల భవన నిర్మాణం మేస్త్రి సురేష్ ఆ ముగ్గురు కార్మికులకు ఈ సంవత్సరం మార్చ్ నెల రావలసిన వేతనం మొత్తం (ఒక లక్ష డేబై) వేలు 1,70,000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు భవన నిర్మాణ మేస్త్రి సురేష్ ని ఎన్నిసార్లు అడిగినా ఈ ముగ్గురి కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వాళ్లను ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ పట్టించుకోక పోవడంతో, అడిగి విసుగు చెందిన కార్మికులు సత్తి, బోలు, చోటు, ఆ ముగ్గురు కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి భవన నిర్మాణ కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి భవన నిర్మాణ మేస్త్రి సురేష్ దగ్గరికి బయలుదేరి మేస్త్రి సురేష్ తో పలుమార్లు చర్చించి కార్మికులకు రావలసిన వేత్తనం మార్చ్ నెల (ఒక్కలక్ష డెబ్బై) వేల రూపాయలు. 1,70,000/- వేల రూపాయలు ఇప్పించారు. భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.